# వెయిట్ ఫర్ మి

రాణీమాలిని

## "ఏమా సౌందర్యం! ఏ గంధర్వకాంతో చెలులతో పేచీపడి నింగిపై దిగినట్టుంది!

దివ్య గేటు తీసి బయటకెళ్ళబోతోంది. కాలేజీకి కాబోలు చేతిలో బుక్స్ ఉన్నాయి. రివ్వున రూమ్‌లోనికి పరుగెత్తాడు నివాస్. చేతికందిన బుక్స్ రెండు తీసుకుని హడావిడిగా ముఖం మరోసారి అద్దంలో చూసుకుని క్రాఫ్ సర్దుకొని రూమ్ లాక్ వేసి నాలుగేసి మెట్లు చొప్పున దూకుతున్నట్లుగా దిగేసి రోడ్డు మీదకొచ్చాడు. స్పీడ్‌గా నడిచి దివ్య దగ్గరకొచ్చాక మెల్లగా అడుగులు వేయసాగాడు. ముందు ఆమె — వెనుక అతడు.

ఎందుకో తల తిప్పి చూసిన దివ్య చిరునవ్వు నవ్వింది. బహుశా ఉదయం సంగతి గుర్తొచ్చిందేమో. నివాస్ కళ్ళప్పగించి చూట్టం మినహా నవ్వలేక — నవ్వురాక నానా అవస్త పడ్డాడు. అతని అవస్త గమనించిన దివ్య మరో మారు నవ్వేసి తల తిప్పుకుంది.

ఆ నవ్వులో టీజింగ్ గమనించి నివాస్‌కి ఉక్రోషం వచ్చింది. ఏమిటీ అమ్మాయి నన్ను చూడగానే నవ్వుతుంది? తనేమన్నా బఫూన్‌లా ఉన్నాడా! లేక తన ముఖానేమన్నా కోతులు ఆడుతున్నాయా? అదే అడిగేస్తాను భయమేంటి? అనుకున్నాడు.

"హలో మిస్!" గొంతు సవరించుకుని పిలిచాడు.

"నన్నే!" అన్నట్టు తలతిప్పి చూస్తూ క్రనెప్పులు రెపరెపలాడించింది.

"ఎందుకలా నవ్వుతున్నారు నన్ను చూసి? నా ముఖానేమన్నా కోతులాడుతున్నాయా?" సీరియస్‌గా అడిగాడు.

"మీరు మాత్రం ఆడపిల్ల ముఖమే చూడనట్లు నోరు తెరిచేసి చూస్తుంటే నవ్వురాదా!" ఎదురు ప్రశ్న వేసింది.

"ఏదో అందంగా ఉన్నారని చూశాను!" అదే స్పీడ్‌లో చెప్పాడు.

"నాకు నవ్వొచ్చింది. నవ్వాను!" రెంటికీ చెల్లు అన్నట్టు చెప్పింది.

"అదే వద్దంటున్నాను. మీరలా నవ్వటం నాకేం నచ్చలేదు!" ఉక్రోషంగా అన్నాడు. ఇద్దరూ మాట్లాడుకుంటూ పక్కపక్కనే నడుస్తున్నారు.

"మొత్తానికి భలే తెలివండీ మీది!" అంది సడన్‌గా దివ్య.

"ఏమిటో! నా తెలివి అప్పుడే మీకెలా తెలిసింది?" అన్నాడు.

"ఉదయం చూసి గంట పూర్తయిందో లేదో అప్పుడే ఏదో వంకతో మాటలు కలిపేశారు" అంది టీజింగ్‌గా నవ్వుతూ.

"ఏం లాభం! ఇన్ని మాటలు మాట్లాడారే గాని మీ నేమ్ చెప్పలేదే!" దిగులుగా ఫేస్ పెట్టి అన్నాడు.

"మీరడగలేదుగా?" నవ్వుతూ అంది.

"నేను మీరడిగారని చెప్పానా! సరే ఇప్పుడడుగుతున్నా చెప్పండి!"

"దివ్య".

"వెరీ నైస్ నేమ్! మిమ్మల్ని చూడగానే మార్నింగ్ ఏమనిపించిందో తెలుసా! ఏ దివ్య లోకం నుంచి దిగివచ్చారో కదా అని! నేమ్ కూడా దివ్య! మనిషికి తగ్గట్టే!" సిన్సియర్‌గా చెప్పాడు. నవ్వేసింది దివ్య.

"ఇఫ్ యూ డోంట్ మైండ్... నౌ ఉయ్ ఆర్ ఫ్రెండ్స్" అన్నాడు కళ్ళనిండుగా ఆశ నింపుకుని.

"ఓ.కే!" చెప్పింది దివ్య. కొత్తగా పరిచయమైనా — ఫ్రాంక్‌గా — హిపోక్రసీ లేకుండా నివాస్ మాట్లాడే పద్ధతి దివ్యకి నచ్చింది. అప్పటి నుంచి వారి మధ్య స్నేహం చిగుర్లు వేసి ఎదగసాగింది.

★★★★

"నిన్ను చూస్తుంటే ఇలాగే మాట్లాడాలనిపిస్తుంది" అన్నాడు.

"నువ్వలాగే మాట్లాడుతూ కూర్చో. నే వెళ్ళిపోతాను" అంది చూపుడు వేలితో బెదిరిస్తూ.

"వద్దు...ప్లీజ్ కాసేపు కూర్చో!" బతిమలాడాడు నివాస్.

"నివాస్! ఓ ఆడపిల్లతో స్నేహం చేస్తూ మాట్లాడే మాటలు ఇవేనా! ఎందుకలా అస్తమానం చూపులతోను — మాటలతోను నువ్వాడపిల్లవి అని గుర్తు చేసేలా బిహేవ్ చేస్తారు. ఇద్దరు మగ వాళ్ళు — ఫ్రెండ్లీగా ఎలా మాట్లాడుకుంటారో అలాగే మాట్లాడొచ్చుగా!" అంది దివ్య.

"ఏదో సరదాకి—చనువుగా మాట్లాడితేనే— నా మీద నీకు పీకల దాకా కోపం వచ్చింది. మేం మాట్లాడుకునే మాటలు చెబితే నన్ను మూడు చెరువుల నీళ్ళు తాగించినా తాగించగలవ్? వద్దులే తల్లీ! నన్నిలా వదిలెయ్!" రెండు చేతులూ

◆◆◆

**ఆమె నవ్వులో టీజింగ్ గమనించిన నివాస్‌కి ఉక్రోషం వచ్చింది.**

◆◆◆

ఉడించాడు నివాస్.

"ప్లీజ్ చెప్పమంటుంటే!" చిన్న పిల్లలా డిగింది.

"చెప్పాక కోపం తెచ్చుకోకూడదు!" అన్నాడు.

"ఓ.కే. కానీ నిజమే చెప్పాలి!" హెచ్చరించింది.

అమ్మాయిలు కనిపిస్తే కళ్ళూ— నోరూ రెండూ ఊరుకోవు ఏదో ఒకటి కామెంట్ చెయ్యకుండా. ఏ అమ్మాయికి ఏ డ్రెస్ బాగుందో ఏ కలర్ బాగుండదో ఏ పిల్ల ఎలా నడుస్తుందో వెయిట్ — సైజ్ ఎంతుంటుందో మాట్లాడుకుంటాం. ఒక్కోసారి తరువాత రోజు ఫలానా అమ్మాయి ఫలానా కలర్ డ్రెస్‌లో వస్తుందని ఆ అమ్మాయి వినేలా బెట్ కాస్తుంటాం. కొంత మంది అమ్మాయిలు మేం చెప్పిన డ్రెస్ మర్నాడు వేసుకొస్తారనుకో..." అంటూ నివాస్ చెబుతుంటే—

"నువ్వింకేం చెప్పక్కరలేదు ఆపేయ్ మహానుభావా! ఆడ పిల్లలంటే మీ దృష్టిలో అల్లరి పెట్టటానికీ ఏడిపించటానికీ అన్న భావం ఉండటం నిజంగా దురదృష్టం. నువ్వు నా ఫ్రెండ్‌వని చెప్పుకోవటానికే సిగ్గుపడుతున్నాను" అంటూ లేచి వెళ్ళబోయింది దివ్య.

మొదట నివాస్ నిజాయితీని చూసే దివ్య అతన్ని అభిమానించింది. మళ్ళీ ఇప్పుడూ నిజాయితీని చూసే అతన్ని నమ్మింది. ఓ ఆడపిల్ల ముందు గొప్పకోసం నేను అందరిలాంటి వాడినికాను. ప్రవరాఖ్యుడిని. ఏ ఆడపిల్లవైపు కన్నెత్తి చూడను. అలాంటి కోతలు కొయ్యకుండా మనసులో మాట ఫ్రాంక్‌గా చెప్పే అతని పద్ధతి నచ్చి స్నేహితురాలిగానే అభిమానించింది.



కానీ — నివాస్ దివ్యని కేవలం స్నేహితురాలిగానే చూడటం లేదు. ఆమెని చూసిన తొలిక్షణంలోనే లైక్ చేసాడు. పరిచయం పెరిగే కొద్దీ ఆ లైకింగ్ లవ్‌గా మారింది.

★★★★

"హాయ్ ! లోపలికిరా!" అంటూ నవ్వుతూ ఆహ్వానించింది దివ్య.

మౌనంగా వచ్చి సోఫాలో కూర్చున్నాడు నివాస్.

"ఏమిటీ అవతారం? దేవదాసు ఫోజా!" మాసిన గడ్డం చూసి అడిగింది.

"ఏం లేదు!" వెంటనే అన్నాడు.

"నాలుగురోజుల నుంచి నీ దగ్గరకు రాలేదని కోపమా!" నవ్వుతూ అడిగింది.

"నాకెందుకు కోపం! నేనెవర్ని నీ మీద కోపం తెచ్చుకోవటానికి" అన్నాడు.

"నువ్వు నా ఫ్రెండ్‌వి! గెస్ట్‌లొచ్చారు. అందుకే నువ్వెలా ఉన్నావో కనిపించటం లేదనుకున్నా వీలు కుదరక రాలేదు." అపాలజీగా చెప్పింది.

"నీకు రావాలనుంటే తప్పక వచ్చేదానివి!" సీరియస్‌గా అన్నాడు.

"నీ మూడ్ బాగున్నట్టు లేదు. టీ తెస్తాను ఉండు" అంటూ లేచింది దివ్య సోఫాలోనుంచి.

నివాస్ వైపు చూస్తూ అడుగు ముందుకు వేయటం తో టీపాయ్ కాలికి తగిలి ముందుకు తూలిపడ బోయింది. నివాస్ చేయి జాపి పట్టుకున్నాడు.

కథ

◆ ◆ ◆

# 'ఇప్పుడు 'లవ్' గోలెందుకు? ఇంకా మనం స్టూడెంట్స్‌మే అని మర్చిపోకు'.

◆ ◆ ◆

మెత్తగా— పూలగుత్తిలా ఉన్న ఆమె స్పర్శతో నివాస్ పరిసరాలు మర్చిపోయాడు. ఎప్పటి నుంచో మనసులో గూడుకట్టుకున్న మనోవేద నంతా వేళ్తో తోసేసినట్టు మాయమైంది. బాహ్య స్మృతిని వివేకాన్ని మర్చిపోయాడు. దివ్యని కౌగి ట్లోకి తీసుకున్నాడు.

"నివాస్! ప్లీజ్ వదులు" అంటూ అరిచింది దివ్య. అతని చేతుల్లోంచి తప్పించుకోవాలని ప్రయత్నించింది. కానీ సాధ్యం కాలేదు.

"ప్లీజ్ దివ్యా? ప్లీజ్ కో ఆపరేట్ విత్ మీ!" నివాస్ మైకం వాతావరణం కూడా అతనికే సహక రిస్తూ పవర్‌కట్ అయింది. నివాస్ మరింత విజృంభించాడు ఆ చీకట్లో. సోఫాలో పడేసి దివ్యని ఎటూ కదలనివ్వకుండా నొక్కి పట్టాడు. ఎన్నా ళ్ళుగానో మనసులో రగులుతున్న కోరిక ఆమె మీద పెంచుకున్న ప్రేమ — ఆమె స్పర్శకి అతని వంట్లో బ్లడ్ అంతా బాయిల్ అవుతున్నట్ల యింది. ఇన్నాళ్ళుగా వేసుకున్న కట్టుబాట్లు సం కెళ్ళు తెంచుకుని నిగ్రహం సడలి అతనిలో కోరిక ఉప్పొంగే వరదగోదారైంది.

కొన్ని నిముషాల తర్వాత ఆవేశం చల్లారింది నివాస్‌లో. వివేకం వెన్ను తట్టింది. జరిగిన దానికి సిగ్గుపడుతూ తలవంచుక్కూర్చున్నాడు. దివ్య ఏడిస్తే ఎలా ఓదార్చాలో మనసులోనే రిహార్సల్స్ వేసుకున్నాడు. దివ్య మౌనంగా మోకాళ్ళపై తల పెట్టుక్కూర్చుంది. రెండు నిమిషాల నిశ్శబ్దం తర్వాత —

"అయాం సారీ!" నివాస్ మెల్లగా గొణిగాడు.

............

ఏడుస్తుందేమో అనుకున్నతనకి ఆమె మౌనాన్ని ఎలా అర్థం చేసుకోవాలో తెలీలేదు.

"సారీ దివ్యా!" మరోసారి లోస్వరంతో చెప్పాడు.

"ఎందుకు?" అడిగింది.

"జరిగిందానికి నేను నిజంగా సిగ్గుపడు తున్నాను" అన్నాడు.

"వద్దు. మరీ అతిగా నటించకు. ఈ నటన చూసే నువ్వు నిజాయితీగా ఫ్రాంక్‌గా మాట్లాడ తావని హిపోక్రసీ లేదని నమ్మి స్నేహం చేశాను. మోసపోయాను" ఆవేశంగా అంది దివ్య.

"అలా మాట్లాడకు దివ్యా ప్లీజ్!" అన్నాడు నివాస్.

"మరి! ఎలా మాట్లాడమంటావు? స్నేహ మన్నా — స్నేహితులన్నా ప్రాణం నాకు. ఆ స్నేహం ముసుగులో నువ్వు చేసిందేమిటి? మంచి ఫ్రెండ్‌లా భావించి క్లోజ్‌గా బిహేవ్ చేసినందుకు నువ్వు నాకిచ్చిన బహుమతి ఇదా!" సూటిగా అడిగింది దివ్య.

"ఓకేటిట్ ఈజీ దివ్యా! అందరితో క్లోజ్‌గా ఫ్రీగా బిహేవ్ చేస్తావు. మగవాళ్ళకి కొమ్ములు న్నాయా! ఆడవాళ్ళకి లేవా! ఆడామగా అంతా ఒక్కటే. అంతా సమానమే అని స్పీచ్‌లిస్తావు. అవన్నీ మాటల్లోనేనా! ఇలాంటివి జరిగితే మేం బాధపడమే. మీ ఆడపిల్లలుగా మరి మీరూ అలాగే కొన్ని కొన్ని విషయాలు మగవాడిలా ఈజీగా తీసుకోవటం నేర్చుకోవాలి" నోరు జారాడు నివాస్.

దివ్యకి అతని మాటల ధోరణికి వళ్ళు మండి పోయింది.

"ఫ్రెండ్లీగా క్లోజ్‌గా ఉన్నంత మాత్రాన కోరిక తీరుస్తాననలేదే! సమానత్వమంటే నా దృష్టిలో నైతికంగా పతనమవటం కాదు. అయినా ఈ డొంక తిరుగుడు కథలెందుకు?" దివ్యా నాకు నువ్వు కావాలి" అని డైరెక్టుగా నువ్వడిగినా నేనింత బాధపడే దాన్ని కాదు. కానీ నువ్వు స్నేహం ముసుగువేసుకుని మంచివాడిలా నటించావు. ఆవేశంగా అంది. దివ్య కళ్ళుఎర్రగా నెత్తుటి ముద్దలా ఉన్నాయి.

"దివ్యా! నేను తప్పుచేశాను. కాదనటంలేదు. కానీ నన్నర్థం చేసుకో! ఐలవ్‌యూ దివ్యా! ఐ వాంట్ యూ!" నివాస్ కూడా ఆవేశంగా చెప్పాడు.

"స్టాపిట్ ఐసే! ప్రేమించిన వాడివైతే నాకీ ద్రోహం చెయ్యవు. కలవారి అమ్మాయి కదా అందంగా ఉంది. మార్కెట్‌లో నాకెలాగు ఇంత ధర రాదు. లవ్ పేరుతో దివ్యని ట్రాప్‌వేసి పెళ్ళా డదాం అని ప్లాన్ వేసుకున్నావు కదూ! నేను నీ ప్రేమని తిరస్కరించేసరికి నా శరీరాన్ని దోచుకుని ఆదర్శమూర్తిలా నిన్ను పెళ్ళాడతాను దివ్యా! అంటే అలాగే ప్రభూ! అంటూ కాళ్ళ పడిపోతాననుకున్నావేమో! అలాంటి పెట్టుకోకు. యాక్సిడెంటల్‌గా నా ప్రమే లేకుండా జరిగిన పొరపాటుకి ప్రాణం తీసుకునే బూజుపట్టిన భావాలు నాకు లేవు. నీతో పెళ్ళికి నేను సిద్ధంగాను లేను. ఇద్దరికీ డిగ్రీ అన్నా పూర్తి కాలేదింకా. ఇంట్లో పెద్దవాళ్ళు మన పెళ్ళికి ఒప్పు కోకపోవచ్చు. అప్పుడు మనం బ్రతకటానికి ఆ రమేది? ఇప్పుడున్న ప్రేమ ఆకర్షణ కొ పోతే ఉండవు. ఆకర్షణ తగ్గాక మోజు తీరాక మైకం తొలగిపోయి వాస్తవాన్ని డైజెస్ట్ చేసుకోలేక ఇద్దరం ఒకరినొకరు దోషిని చేసి నిందించు కుంటూ ఏడ్పులతో పస్తులతో నో — నెవ్వర్! అలా బ్రతకటం నాకిష్టం లేదు.

నేను నా ఫ్యూచర్ గురించి ఎన్నో కలలు కన్నాను. మా పేరెంట్స్ నా మీద ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. యాక్సిడెంటల్‌గా జరిగిన పొర పాటుకి నా జీవితాన్ని బలివేసుకోలేను నువ్వు నిజంగా నన్ను ప్రేమిస్తే లైఫ్‌లో సెటిలై సొసైటీలో నీకంటూ ఓ స్థానం ఏర్పరచుకుని నా కో ఎదురుచూడు. అప్పటికీ నీకింకా నా మీద ప్రే వుంటే నిన్ను పెళ్ళి చేసుకోవటానికి నాకేం అభ్యంతరంలేదు. బట్ వన్ కండిషన్! ఆస్తిపర రాలైన దివ్యగా కాదు. కేవలం దివ్యగా మాత్రమే నన్ను స్వీకరించటానికిష్టపడితేనే. మళ్ళీ నన్ను కలవాలనీ నాతో మాట్లాడాలనీ ప్రయత్నించకు" దివ్య తన అభిప్రాయాన్ని నిర్భయంగా సూటిగా చెప్పేసి తన రూమ్‌లోకెళ్ళి ధన్‌మంటూ తలు పులు మూసుకుంది.

ఆ హాల్లో ఒంటరిగా నిల్చుండిపోయాడు నివాస్. పిడికిళ్ళు బిగించి మనసు లోనే ఓ నిర్ణయానికొచ్చాడు. దివ్య రూమ్ దగ్గర కెళ్ళాడు.

"దివ్యా! నిద్రాహారాలు మానైనా సరే పట్టు దలతో శ్రమించి నువ్వు చెప్పిన స్టేటస్ సందుకుం టాను. ఆ తర్వాతే తిరిగివచ్చి నిన్ను నిన్నుగా నా స్వంతం చేసుకుంటాను. కానీ ఒక్క విషయం తెలుసుకో! యువతీయువకుల మధ్య ఆకర్షణలో నుంచి స్నేహం ఆ స్నేహంలో నుంచి ప్రేమ ఉదయిస్తుంది. నాది నిర్మలమైన ప్రేమని నిరూ పిస్తాను. గుడ్ బై! సీయూ ఎగైన్!" ఆమెకు విని పించేలా చెప్పి బయటకు నడిచాడు నివాస్.

◆

Edited Printed and Published by D. Bheem Reddy for Kakatiya Publications,
5-8-55/A, Nampally Station Road, Hyderabad-500 001. Phone: 201181.
Madras Phone: 8252940.
SUBJECT TO HYDERABAD JURISDICTION